# అభివృద్ధికి చిరునామాగా ఎల్బీ నగర్

- ప్రజలకిచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హస్తినాపురంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 3: నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. హస్తినాపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో రూ.5.40కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్‌ల సహకారంతో రూ.వేల కోట్లు నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాలనీల్లోని సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించేందుకు 118 జీవో తీసుకురావడం జరిగిందన్నారు. ఇంటి పన్నులను ఎక్కడా జరగని విధంగా తగ్గించామన్నారు. గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించి, ఆ స్థలంలో మల్టి స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తాను సిగ్నల్ ఫ్రీ రహితంగా తీర్చిదిద్దామన్నారు. ఆటోనగర్‌లో ఇసుక లారీల అడ్డాను తరలిస్తున్నామన్నారు. తాను చేసిన అభివృద్ధి కళ్లముందు కనిపిస్తుందన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యం చారి, సీనియర్ నాయకుడు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ నాయక్, ఉదయ్‌కుమార్ రెడ్డి, డేరంగుల కృష్ణ, కంచర్ల శివారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆదిలక్ష్మి, ద్వారకానగర్ కాలనీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కొల్లు నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.353 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. **... Disputant**
And
C. Amarender Reddy and others **... Opponents**

**NOTICE**

To
3) C. Amarender Reddy, S/o C. Bala Krishna Reddy, aged 42 years, Occ: Civil Contractor at Karvena Project, R/o H.No.727/28/1, Road No.5, Durga Nagar, Karmanghat, Saroornagar, Hyderabad town & Dist. **Opponents**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **07-10-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415


# గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఇన్‌చార్జి ఎంపీపీ



మహేశ్వరంలో రూ.20లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, చిత్రంలో ఎంపీటీసీ సుదర్శన్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, తదితరులు

మహేశ్వరం, అక్టోబర్ 3: గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్ తెలిపారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో రూ.20లక్షల జిల్లా పరిషత్ నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో పెండింగ్ పనులను దశలవారీగా చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుదర్శన్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, వార్డు సభ్యులు వీరబాబు, రాఘవేందర్, నాయకులు నవీన్, సంజీవ, కటికల శ్రీనివాస్, రాజేశ్, కటికల ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి వజ్రలింగం తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL. JR. CIVIL JUDGE R.R. DISTRICT COURT: AT NTR NAGAR**
EP.No 37 of 2022
in
AA/CF/No.517 of 2019
M/s Margadarsi Chit Fund P Limited ...DHR/Plaintiff
AND
Mr. Vanam Srinivasulu & Others ...JDR/Defendants

To
Mr.V.Srinivasulu, S/o.V.Yadagiri, R/o H.No. 1-1-403/102, Prajay Nivas Apts.. Mohan Nagar, Kothapet, R R District. ...JDR No.1

**TO WHOMSOEVER IT MAY BE CONCERN**

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of Rs.**2,31,720/-.** Auction is going to be held on 13-10-2023 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

**SCHEDULE OF PROPERTY TO JDR No.01 Mr.V.SRINIVASULU REGISTERED VIDE SALE DEED No.17175/2017. Dt:20.12.2017**

All that the Residential Flat bearing No.10 in Ground Floor, Block No.IV having Municipal No.1-1-400/G10, with a Plinth area 565 Sq fts, including common areas of Residential Complex named as "PRAJAY NIVAS-II, along with undivided share of land admeasuring 9.32 sq. Yds., or 7.79 Sq.Mtrs., out of AC-3.00 Gunts, which forms Part of Survey Nos. 121 (Part), 122, 123 (Part) & 124 (Part) situated at Mohan Nagar, Kothapet Village, under GHMC L.B.Nagar Circle, Uppal Mandal, Medchal. **North:** Open to Sky, **East:** Flat No.9/IV, **South:** Corridor & Open to Sky, **West:** Open to Sky. The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

**((BY ORDER OF THE COURT))**
Sd/- **T.KAMALAKAR,** Advocate
NTR NAGAR, Date:


# పోలీసులను సన్మానించిన బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు



బడంగ్‌పేట/పహాడీషరీఫ్, అక్టోబర్ 3: ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేందుకు కృషి చేసిన పోలీసులు సహకారం గొప్పదని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో బాలాపూర్ సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్సై సైదులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ.. గణేశ్ నవరాత్రుల్లో భాగంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయం రూ.11,77,915 వచ్చాయని తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్

పహాడీషరీఫ్, అక్టోబర్ 3: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని బాలాపూర్ పోలీసులు రిమాండ్‌కు తరిలించారు. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఈస్ట్ గోదావరి, రంపచోడవరం ప్రాంతానికి చెందిన కురుసం రాజేశ్ దొర(23) సీలేరు నుంచి హైదరాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్నాడు. గంజాయిని విక్రయించడానికి మంగళవారం బాలాపూర్ ప్రాంతానికి బస్సులో గంజాయిని తీసుకొస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ జోన్ ఎస్ఓటీ, బాలాపూర్ పోలీసులు శివాజీ చౌక్ వద్ద దాడి చేశారు. అతడి నుంచి 10 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 2.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజేశ్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు అనంతరం రిమాండ్‌కు తరలించారు.

## బాలిక అదృశ్యం



జోయా బేగం (ఫైల్)

పహాడీషరీఫ్, అక్టోబర్ 3: బాలిక అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాదిఏ ముస్తఫా కాలనీలో నివాసముంటున్న జోయా బేగం(14) ఈనెల 2న ఉదయం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లి అజ్రా బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



పద్మశాలి దసరా మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ

## దసరా మేళా బ్రోచర్ ఆవిష్కరణ

ఆర్కేపురం, అక్టోబర్ 3 : పద్మశాలి సంఘం ఎల్బీనగర్ ఆధ్వర్యంలో నవంబర్ 5న ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి ఆవరణంలో నిర్వహించే 21వ పద్మశాలి దసరా మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత మాట్లాడుతూ.. జంట నగరాల నుంచి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పద్మశాలి కులస్తులు వేలాదిగా హాజరవుతూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ మేళాలో పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మేళా చైర్మన్ కౌకుంట్ల రవితేజ మాట్లాడుతూ.. ఈ సారి మేళాలో పద్మశాలీయులు రాజకీయంగా ఎదుగుట గురించి చర్చించడంతో పాటు సన్మానాలు, ఉచిత వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాఘురాం, గడ్డం లక్ష్మీనారాయణ,వేముల రామునేత, తులసీదాస్, పున్న రమేశ్, గుర్రం శ్రావన్, తలాటి రమేశ్, జెల్ల జగన్నాథం, ప్రభాకర్, కొత్త జగన్ తదితరులు ఉన్నారు.



నాగోల్ డివిజన్ సాయినగర్‌కాలనీలో శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి శోభాయాత్రలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. – మన్సూరాబాద్, అక్టోబర్ 3

## విద్యార్థులు క్రమశిక్షణను పెంపొందించుకోవాలి



వనస్థలిపురం ప్రభుత్వ స్కూల్‌లో పాఠాలు బోధిస్తున్న సీఐ జలందర్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 3: విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని వనస్థలిపురం సీఐ జలందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వనస్థలిపురం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి.. 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పట్టుదల, క్రమశిక్షణ ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజానికి దిక్సూచిగా నిలవాలన్నారు. నేరపూరిత ఆలోచనలకు దూరంగా ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తులు, వస్తువుల సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా



గాంధీనగర్‌లో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న సూర్ణగంటి అర్జున్

బడంగ్‌పేట, అక్టోబర్ 3: త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని 28వ వార్డు కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తెలిపారు. గాంధీనగర్ చౌరస్తా, నైన్ హిల్స్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, మారుతీనగర్, సప్తగిరి ఎన్ క్లేవ్‌లలో జరుగుతున్న సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వార్డులో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేయిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, నరేశ్, తిరుపతయ్య, వేణు, సత్యనారాయణ, మాధవిలత, పవన్, అరుణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.